కంప్యూటర్

1. గణితం, హేతుబద్ధమైన విషయాలను నిర్వహించే ఎలక్ట్రాన్ పరికరం?

జ. కంప్యూటర్

2. కంప్యూటర్‌లోని భాగాలు?

జ. సీపీయూ, మానిటర్, కీబోర్డు, మౌస్

3. కంప్యూటర్ పనిచేసే విధానం?

జ. ఇన్‌పుట్ → ప్రాసెస్ → ఔట్‌పుట్

4. కంప్యూటర్‌కు కావాల్సిన దత్తాంశం, ఆదేశాలను వేటి ద్వారా అందిస్తారు?

జ. ఇన్‌పుట్ (నివేశ సాధనం)

5. కీబోర్డు, మౌస్, స్కానర్, మైక్రోఫోన్, వెబ్ కెమెరా వేటికి ఉదాహరణ?

జ. ఇన్‌పుట్ సాధనాలు లేదా నివేశ సాధనాలు

6. దత్తాంశాన్ని టైపు చేయడానికి, కంప్యూటర్‌కు ఆదేశాలివ్వడానికి ఉపయోగపడే సాధనం?

జ. కీ బోర్డు

7. మానిటర్ మీద కనిపించే వివిధ అంశాల్లో మనకు కావాల్సిన దానిని దేనితో ఎంచుకోవచ్చు?

జ. మౌస్

8. చిత్రానికి సంబంధించిన కచ్చితమైన నకలు తీసి కంప్యూటర్‌లో భద్రపరిచేది?

జ. స్కానర్

9. కంప్యూటర్‌లో ధ్వనిని రికార్డు చేయడానికి ఉపయోగపడేది?

జ. మైక్రోఫోన్

10. దృశ్యాలను కంప్యూటర్‌లో భద్రపరిచే పరికరం?

జ. వెబ్‌కెమెరా

11. కంప్యూటర్ తనకిచ్చిన ఆదేశాలకనుగుణంగా దత్తాంశం ఉపయోగించుకొని అంతిమ ఫలితాలను తయారుచేసి ఇవ్వడాన్ని ఏమంటారు?

జ. ప్రాసెస్

12. కంప్యూటర్ ప్రాసెస్ చేయడానికి అందించే ఆదేశాల సముదాయం?

జ. కంప్యూటర్ ప్రోగ్రాం

13. సీపీయూని విస్తరించండి?

జ. సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్ (ప్రధాన కార్యసరణ భాగం)

14. కంట్రోల్ యూనిట్‌కు పంపే సంకేతాలను అర్థ వివరణ చేసే సాధనం?

జ. డీకోడర్

15. మైక్రోప్రాసెసర్‌లో దత్తాంశాన్ని, ప్రోగ్రాంను తాత్కాలికంగా నిలువ చేసేందుకు ఉపయోగపడే సాధనం?

జ. మెమొరీ

16. అన్ని రకాల గణిత, తార్కిక సంబంధ గణనలన్నింటిని చేసే సాధనం?

జ. అరిథ్‌మెటిక్ లాజిక్ యూనిట్(ఏఎల్‌యూ)

17. మైక్రోప్రాసెసర్‌లో గణనలన్ని పూర్తి అయినప్పుడు ఫలితాలను చూపే విభాగం?

జ. నిర్గమ సాధనం(అవుట్‌పుట్)

18. నిర్గమ సాధనంగా (అవుట్‌పుట్) ఉపయోగపడే సాధనం?

జ. మానిటర్, ప్రింటర్, స్పీకర్

19. కంట్రోల్ యూనిట్, మెమొరీ, ఏఎల్‌యూ మూడు భాగాలని కలిపి ఏమంటారు?

జ. సీపీయూ

20. మానవ శరీరంలో కేంద్రీయ నాడీమండలం వంటిదని కంప్యూటర్లో ఏభాగాన్ని పోల్చవచ్చు?

జ. సీపీయూని

21. కంప్యూటర్ వాడుకలో బిట్ అంటే?

జ. 1 లేదా 0 బైనరీ డిజిట్

22. బైట్ అంటే?

జ. ఎనిమిది బిట్ల సముదాయం

23. ఒకటి అంత కంటే ఎక్కువ బైట్లు కలిసి ఏర్పడేది?

జ. పదం

24. కంప్యూటర్‌లో వాడే దత్తాంశాన్ని దేనిలోకి మార్చాలి?

జ. ద్వి సంఖ్యామానం

25. కంప్యూటర్ ఉపయోగించుకునే అంతరభాష?

జ. యంత్ర భాష

26. కంప్యూటర్ ఆదేశాలను అర్థం చేసుకునే భాష?

జ. యంత్రభాష

27. కంప్యూటర్‌లో హార్డ్‌వేర్ అంటే?

జ. కంప్యూటర్‌లోని భౌతిక భాగాలు(సీపీయూ, ఇన్‌పుట్, అవుట్‌పుట్)

28. కంప్యూటర్ వాడుకలో బాగా ప్రచారంలో ఉన్న యంత్ర భాష?

జ. అసెంబ్లర్

29. కంప్యూటర్‌లో ఉన్నత స్థాయి భాషను యంత్ర భాషలోకి మార్చేందుకు ఉపయోగించే ప్రోగ్రాం?

జ. కంపైలర్

30. కంప్యూటర్‌లో సాఫ్ట్‌వేర్ అని దేన్ని అంటారు?

జ. కంపైలర్, మనం రాసే ప్రోగ్రాంలను కలిపి

31. బేసిక్, పోర్టాన్, కోబాల్, పాస్కల్,'సి' లు ?

జ. కంప్యూటర్ ఉన్నత స్థాయి భాషలు

32. యంత్ర భాష అనేది దేనిపై ఆధారపడుతుంది?

జ. కంప్యూటర్ హార్డ్‌వేర్‌పై

33. సమాచార సాంకేతిక శాస్త్రం అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించే సాధనం?

జ. కంప్యూటర్

34. 'ఆధునిక మానవుడి ఉత్తమ సేవకుడు' అని దేన్ని పిలుస్తారు?

జ. కంప్యూటర్

35. సీపీయూలోని ప్రధాన భాగాలు?

జ. సీయూ, మెమొరీ, ఏఎల్‌యూ

36. మైక్రోప్రాసెసర్ వేటి కలయికతో ఏర్పడుతుంది?

జ. ICలతో (Integrated Circuit)(తాత్కాలిక వలయాల సముదాయం)

37. IC లోఉన్న అర్ధ వాహకాలు?

జ. ట్రాన్సిస్టర్, డయోడ్‌లు

38. మనం రాసే ప్రోగ్రాంలను ఏమంటారు?

జ. సాఫ్ట్‌వేర్

39. కంప్యూటర్‌కు ఆదేశాలను దేనిలో నివేదిస్తారు?

జ. బైనరీ కోడెడ్ డెసిమల్ (BCD)

40. కంప్యూటర్‌లో దత్తాంశం, గ్రాఫ్‌లు, చిత్రాలు, ఫలితాలు చూడడానికి వీలైన సాధనం?

జ. మానిటర్

41. కంప్యూటర్ ద్వారా గణించిన ఫలితాలను కాగితం మీదకు బదిలీ చేసే సాధనం?

జ. ప్రింటర్

43. A.T.M. అంటే?

జ. ఆటోమేటెడ్ టెల్లర్ మెషిన్

44. దూరప్రాంతాల్లోని మిత్రులకు, బంధువులకు కంప్యూటర్‌లో ఉత్తరాలు రాసే విధానం?

జ. ఈ మెయిల్

45. అన్ని రంగాల్లోను కంప్యూటర్లను వినియోగించడానికి కారణం?

జ. కచ్చితంగా పనిచేయగల సామర్థ్యం, వేగం, సమాచార విలువ ఉండడం వల్ల